# పేస్‌లో ఘనంగా ముగిసిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ఒంగోలు, జూన్ 12, ప్రభాతవార్త**

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలకి సంబంధించి నాలుగవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం పేస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ మద్దిశెట్టి వేణుగోపాలరావు, రీచార్ట్ కింగ్ చత్రగడ్డ రీజనల్‌హెడ్ అకాడమిక్స్ ఎలియన్సెస్( టిసిఎస్), నార్ని గుండాబత్తుల డైరెక్టర్ ఏపీఏసీ




పీపుల్ ఎట్ స్టోరబుల్ ఇండియా హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసు బాబు గారు మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల నిబద్ధత విలువలను పాటించారని అలాగే కళాశాల నుండి గ్రాడ్యుయేట్స్ అయినా ప్రతి ఒక్కరిని అభినందించారు. నరీచార్ట్ కింగ్ చత్రగడ్డ మాట్లాడుతూ యువ ఇంజనీర్లు సరైన కెరీర్ ని ఎంచుకొని అందుకు తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మా కళాశాలలో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యతోపాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను మొదటి సంవత్సరం నుండే కల్పిస్తున్నారని తెలియజేశారు. కాలేజ్ ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా, 30 ప్రసిద్ధ సంస్థలలో అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లలో 70 మంది ఉన్నత ఉద్యోగాలను సాధించారని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన 1018 మంది బి.టెక్ విద్యార్థులకు, 44 మంది ఎంటెక్ విద్యార్థులు, 109 మంది ఎంబీఏ విద్యార్థులకు అందరికీ డిగ్రీ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి. నియంత్రణాధికారి డాక్టర్ జి.ఇ.బాబు, డీన్ ట్రెనింగ్ కె రూప అకేష్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

THE Hans India

# PACE Engineering College celebrates 4th Graduation Day

HANS NEWS SERVICE
ONGOLE




PACE Engineering College celebrated its 4th Graduation Day at its campus in Ongole on Saturday, conferring degrees on more than 1,170 students from engineering, postgraduate and management programmes.

The ceremony was attended by College Chairman Maddishetti Venugopal Rao; Richard King Chatragadda, Regional Head – Academic Alliances, TCS; and Narni Gundabattula, Director, APAC People at Storable India.

Addressing the graduates, the speakers stressed the importance of continuous learning, innovation and skill development in a rapidly evolving technological environment. They advised students to remain adaptable to changing industry requirements and pursue excellence in their chosen careers.

Vice-Chairman Maddishetti Vasu Babu said the institution has been committed to imparting quality education while nurturing responsible citizens with strong values.

College Secretary and Correspondent Dr Maddishetti Sridhar, College Principal Dr GVK Murthy, Controller of Examinations Dr GE Babu, Dean of Training and Placements K Roopa Akeesh, faculty members, heads of departments, parents and students attended the graduation ceremony.

సూర్య
www.suryaa.com
14 Jun 2026 - Page 5
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల | సూర్య www.suryaa.com





# నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్య శిక్షణకు తొలి ప్రాధాన్యత

## పేస్‌లో ఘనంగా ముగిసిన నాలుగో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలకి సంబంధించి నాలుగవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం పేస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ మద్దిశెట్టి వేణుగోపాలరావు, రీచార్ట్ కింగ్ చత్రగడ్డ రీజనల్ హెడ్ అకాడమిక్స్ ఎలియన్సెస్( టిసిఎస్), నార్ని గుండాబత్తుల డైరెక్టర్ ఏపీఏసీ పీపుల్ ఎట్ స్టోరబుల్ ఇండియా హాజరైయ్యారు. ఈ కార్యక్రమం లో ముందుగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అతిథులకు పుష్పగుచ్ఛాలు, పూలమాల, జ్ఞాపికలతో సత్కరించి సభకు పరి చయం చేశారు. పరీక్షా నియంత్రణాధికారి డాక్టర్ జి.ఇ.బాబు అధ్యాపకులను, తల్లిదండ్రులను, పట్టభద్రులందరికీ స్వాగతం పలికి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసుబాబు మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల నిబద్ధత విలువలను పాటించారని అలాగే కళాశాల నుండి గ్రాడ్యుయేట్స్ అయినా ప్రతి ఒక్కరిని అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన రీచార్ట్ కింగ్ చత్రగడ్డ మాట్లాడుతూ యువ ఇంజనీర్లు సరైన కెరీర్‌ని ఎంచుకొని అందుకు తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మా కళాశాలలో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యతోపాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను మొదటి సంవత్సరం నుండే కల్పిస్తున్నారని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి మాట్లాడుతూ పట్టభద్రులందరినీ అభినందిస్తూ మీ తెలివితేటలు, విద్యా సమాజానికి, దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని తెలియజేశారు. కళాశాల పరీక్షా నియంత్రణాధికారి డాక్టర్ జి.ఇ.బాబు ప్రాధాన్యత అంశాలపై మాట్లాడారు. కళాశాల డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కె.రూప అకేష్ మాట్లాడుతూ కాలేజ్ ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా, 30 ప్రసిద్ధ సంస్థలలో అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లలో 70శాతం మంది ఉన్నత ఉద్యోగాలను సాధించారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ సంవత్సరం విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు సమానంగా కోరు కంపెనీలో ఉద్యోగాలు సాధించడం చాలా ఆనందంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, బిటెక్, ఎంటెక్, ఎంబిఏ 2022-2023 అడ్మిషన్ బ్యాచ్‌ల విద్యార్థులు పాల్గొని నాలుగవ గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా విజయవంతం చేశారు.

ఈనాడు
epaper.eenadu.net



విద్యార్థినికి పట్టా అందజేస్తున్న కళాశాల కార్యదర్శి శ్రీధర్ తదితరులు

# నైపుణ్యాల పెంపుతోనే

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్య తర్వాత ప్రతి ఒక్కరూ ఉద్యోగ రీత్యా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కళాశాల కార్యదర్శి మద్దిశెట్టి శ్రీధర్ సూచించారు. ఒంగోలు సమీపంలోని పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.

నుంచి ఇం
నంతోపాటు
న్నారు.
చెందిన 1,0
ఎంబీఏ
అందజేశారు
వేణుగోపాల
బాబు, అక

ABN ఆంధ్రజ్యోతి

# పేస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు



విద్యార్థినికి పట్టాను అందజేస్తున్న కళాశాల నిర్వాహకులు

ఒంగోలు విద్య, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాల నాల్గవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ మద్దిశెట్టి వేణుగోపాలరావు, రీచార్జ్ కింగ్ చత్రగడ్డ రీజనల్ హెడ్ అకాడమిక్స్ ఎలియన్సెస్, నార్ని గుండా బత్తుల డైరెక్టర్ ఏపీఏసీపీపుల్ ఎట్‌స్టోరబుల్ ఇండియాలు హాజరయ్యారు. వారిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసుబాబు మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల నిబద్ధత, కృషి ఎంతో విలువైనదన్నారు. రీచార్జ్‌కింగ్ చత్రగడ్డ మాట్లాడుతూ యువ ఇంజనీర్లు సరైన కేరీర్‌ను ఎంచుకొని తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ తమ కళాశాలలో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యతో పాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యం మొదటి సంవత్సరంనుంచే కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, పరీక్షల నియంత్రణాధికారి జీఈ.బాబు, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఆదివారం 14, జూన్ 2026

# ముగిసిన 'పేస్'లో గ్రాడ్యుయేషన్ డే



విశాలాంధ్ర- ఒంగోలు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలకి సంబంధించి నాలుగవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం పేస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ మద్దిశెట్టి వేణుగోపాలరావు, రీచార్ట్ కింగ్ చత్రగడ్డ రీజనల్ హెడ్ అకాడమిక్స్ ఎలియన్సెస్( టిసిఎస్), నార్ని గుండాబత్తుల డైరెక్టర్ ఏపీఏసీ పీపుల్ ఎట్ స్టోరబుల్ ఇండియా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అతిథులకు పుష్ప గుచ్చాలు , పూలమాల , జ్ఞాపికలతో సత్కరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మా కళాశాలలో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యతోపాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను మొదటి సంవత్సరం నుండే కల్పిస్తున్నారని తెలియజేశారు. కళాశాల పరీక్షా నియంత్రణాధికారి డాక్టర్ జి.ఇ.బాబు మాట్లాడుతూ 1018 మంది బి. టెక్ విద్యార్థులకు మరియు 44 మంది ఎంటెక్ విద్యార్థులు మరియు 109 మంది ఎంబీఏ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేయడంపై హర్షం వ్యక్తం చేశారు. వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.